దిన పత్రిక తొలి సమయం

మంగళవారం , 13 - 1 -2026

# పివైఎల్ ఆధ్వర్యంలో మర్రిగూడెంలో క్రీడలు ప్రారంభం

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహిచడంలో ప్రభుత్వాలు విఫలం

## నరసింహారావు, మోతిలాల్, ఉదయ్



**తొలి సమయం, ఇల్లందు,జనవరి 12 :**
ఇల్లందు మండలం మర్రిగూడెం పంచాయతీలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాతి పండగ సందర్బంగా కబడ్డీ, వాలీబాల్ క్రీడాలను నిర్వహించడం జరిగింది. పి వై ఎల్ మర్రిగూడెం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జోగా రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షుడు చింత నరసింహారావు ఆవిష్కరణ చేయగా పివైఎల్ ఇల్లందు మండల కార్యదర్శి మోతిలాల్, న్యూడెమోక్రసీ మండల నాయకులు ఉదయ్, కాంతారావు,కోటన్న బోయి తండ మాజీ సర్పంచ్ సంతు లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం లో క్రీడాలను ప్రోత్సహించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం అయింది అని, క్రీడలలో కులం, మతం, డబ్బు, రాజకీయ జోక్యం ఎక్కువైందని, దీనివలన ఒలింపిక్ క్రీడలలో స్వర్ణం రావడం లేదని, మట్టిలో మాణిక్యం ని వెలికితిసే క్రమంలో ప్రగతిశీల యువజన సంగం పి వై ఎల్ ఆధ్వర్యంలో క్రీడాకారులని ప్రోత్సహించే ఉద్దేశం తో కబడ్డీ, వాలీబాల్ ను నిర్వహిస్తున్నాం అని, నేటి యువతరం డ్రగ్స్, గంజాయి, గుట్కామత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, దేశభక్తి, క్రమశిక్షణ కలిగి ఉండాలని, ప్రజాసమస్యల పై ప్రశ్నించే గొంతుక గా యువత ఉండాలని, భగత్ సింగ్ ని స్పూర్తి గా తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమం లో న్యూడెమోక్రసీ నాయకులు మర్రిగూడెం సర్పంచ్ రమేష్, కోటన్న, గోగ్గెలా రాజు,విజయ్, ఉప సర్పంచ్ పగడయ్య, సురేష్, లక్ష్మన్న, రమేష్, కన్నయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# యువ న్యాయవాదులు వృత్తిలో అంకితభావం కలిగి ఉండాలి



## వివేకానందుని బోధనలు యువతకు మార్గదర్శం

## అదనపు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ అర్వపల్లి కృష్ణతేజ్

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువశక్తి లీగల్ ఎక్సెలెన్సీ అవార్డుల ప్రధానం

## న్యాయవాది పరిషత్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు

## పరిషత్ జిల్లా అధ్యక్షుడు నలుసాని ప్రభాకర్ రెడ్డి

**తొలి సమయం మహబూబాబాద్, జనవరి 12 :**
న్యాయవాది పరిషత్ మహబూబాబాద్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నలుసాని ప్రభాకరెడ్డి అధ్యక్షతన శ్రీ స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని మహబూబాబాద్ బార్ అసోసియేషన్ హాలులో ఘనంగా నిర్వహించి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా యువతను ప్రోత్సహించడం, వారిలో స్పూర్తి నింపడం కోసం యువ న్యాయవాదులు వాసం ఆనంద్ కుమార్,దర్శనం రామకృష్ణ ,బస్కే మధు, కాసాని మౌనిక,మణికొండ ప్రవీణ,గుగులోత్ సునీత లకుయువ శక్తిలీగల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026 అవార్డ్స్ ముఖ్య అతిథి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏ. కృష్ణ తేజ, అతిథులు బార్ అసోసియేషన్ అద్యక్షుడు ఏ. ప్రేమచందర్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య, కేంద్రప్రభుత్వ న్యాయవాది తుంపిల్ల శ్రీనివాస్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఆరెల్లి శ్రీనివాస్ లు ప్రధాన చేసి ఘనముగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏ. కృష్ణ తేజ మాట్లాడుతూ దేశ నిర్మాణం, అభివృద్ధి , దేశపురోగతి యువత సహకారంపై ఆధారపడి ఉంటుంది. దేశాభివృద్ధిలో యువశక్తి చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అటువంటి యువజన సమూహం యొక్క శక్తి , సామర్థ్యాన్ని ప్రపంచానికి మొదటిసారిగా తెలియజేసినది స్వామి వివేకానంద అని అన్నారు. గొప్ప వ్యక్తి యొక్క జన్మదినాన్ని , యువతకు స్ఫూర్తి. యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమని భావించిన వివేకానంద ఆలోచనలతో యువతను ఏకం చేయాలన్నారు. ఈ కార్యక్రమములో న్యాయవాది పరిషత్ ఉపాధ్యక్షుడు గాదె కమల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పుల్లఖండం శ్రీనివాస స్వామి,కోశాధికారి పిన్ని రాము, న్యాయవాదులు దేగల సత్యనారాయణ, దూదిమట్ల మహేందర్, ఊడుగుల హరికృష్ణ, కొర్ర మున్నా, తొణుకునూరి సైదులు, బి.లాలూ, టి.సునీత, ఉడుగుల రాజ్ కృష్ణ, బి.శ్రీనివాస్, కట్కూరి శ్రీనివాస్, సునీత, బొద్దుల దేవి, బి. బాలాజీ , సుమన్, భూక్యా సురేష్ , పి.ఉమామహేశ్వర్ రావు, చిట్యాల నరేష్, చల్లా అశోక్, జరుపుల సురేష్, ఉగ్గుల అశోక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పడ్డ ఉపాధ్యాయుల సమస్యలపై స్పందన లేదు

## టిపిటిఎఫ్ ఇల్లందు మండల శాఖ



**తొలి సమయం, ఇల్లందు, జనవరి 12 :**
ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయింది ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏనాడు స్పందించలేదు. సమస్యల పైన ఉద్యమించడానికి టిపిటిఎఫ్ ముందు ఉంటుందని మండల అధ్యక్షుడు భూక్యా వెంకట్రాం ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు తెలియజేశారు. బతికి ఉన్నవారికి బతకడానికి డబ్బులు ఇవ్వకుండా చనిపోయిన వారికి ప్రమాద భీమగ 1.02 ప్రకటించడం విడ్డూరం. ఆశల పల్లకిలో ఊరేగిస్తూ మైమరిపిస్తుంది ఈ ప్రభుత్వం. పి ఆర్ సి ని ప్రకటించి డి ఏ ను,ఇవ్వాలని ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు పెన్షనరి ప్రయోజనాలను ఇవ్వాలి అనారోగ్య సమస్యలతో పిల్లల చదువులు పెళ్లిళ్లు చేయాలని దాచుకున్న డబ్బులు రాక కాలం చెల్లిస్తున్నారు ఉపాధ్యాయులు. ఉపాధ్యాయుల జి పి ఎఫ్,టి ఎస్ జి ల్ ఐ, సరెండర్ లీవ్ లను. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. సి.పి.ఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలి. ఆశ్రమ పాఠశాలలో పండిట్ పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతి కల్పించాలి.